- 18 ఓటీటీలపై కేంద్రం నిషేధం
- సీఈసీ కమిషనర్లుగా సుఖ్‌బీర్, జ్ఞానేశ్
- బెంగళూరుకు నీటి సమస్యే లేదు: డీకే
- కశ్మీర్ నుంచి కన్యాకుమారిదాకా ఉద్యమిస్తాం
- స్త్రీ నిధి మహిళలకు ప్రమాద బీమా

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




పెట్రోల్, డీజిల్‌పై రూ.2 తగ్గింపు

ఎన్నికల ముందు మోదీ సర్కార్ తాయిలం

› 7


శుక్రవారం FRIDAY 15.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 280 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

శుక్రవారం, సూర్యోదయం: 6-24, సూర్యాస్తమయం: 6-26. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 10-10 వరకు. నక్షత్రం: కృత్తిక సాయంత్రం 4-07 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-54 నుంచి పగలు 12-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-48 నుంచి ఉదయం 9-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-37. అమృతకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-21 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# జేఎల్ కావాలా?

## గురుకుల ఉద్యోగాలపై బ్రోకర్ల బేరాలు

- ఒక్కో పోస్టుకు 30 లక్షలు డిమాండ్
- డెమో మార్కులు వేయిస్తామని ఆశలు
- 1:2 జాబితాలోని అభ్యర్థులే టార్గెట్
- ఆందోళన బాటలో అభ్యర్థులు
- ఇటీవల ప్రజాభవన్ ఎదుట ధర్నా
- సెక్రటేరియట్ ముట్టడికి సన్నాహాలు
- ట్రిబ్ వ్యవహారంపై అనుమానాలు
- కటాఫ్ మార్కులు ప్రకటించని ట్రిబ్
- ఎంపికైన అభ్యర్థుల మార్కులు వెల్లడించకపోవడంపై ఆందోళన
- ఆర్టీఐ కింద కోరినా స్పందన కరువు



డెమో మార్కుల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రజాభవన్ వద్ద జరిగిన ఆందోళనలో మాట్లాడుతున్న అభ్యర్థి

**ట్రిబ్ వ్యవహారమే ఆరోపణలకు ఊతం**

*ట్రిబ్ వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. టీజీటీ, పీజీటీ, పీడీ తదితర పోస్టుల విషయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన మరుసటిరోజే ఆయా పోస్టులకు ఎంపికైన 1:1 అభ్యర్థుల జాబితాను ట్రిబ్ ప్రకటించింది. కానీ జేఎల్, డీఎల్ పోస్టులకు సంబంధించిన జాబితాను సర్టిఫికెట్ వెరిఫికేషన్, డెమోలను తీసుకున్న దాదాపు వారం పది రోజుల అనంతరం ప్రకటించింది. ఈ జాప్యమే పోస్టుల భర్తీలో గోల్‌మాల్ జరిగిందనే ప్రచారానికి ఊతమిస్తున్నది.*

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): ఉద్యోగాల భర్తీ వ్యవహారంలో బ్రోకర్లు చెలరేగిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అంగట్లో అమ్మకానికి పెడుతున్నారు. గురుకులాల్లో జూనియర్ లెక్చరర్ పోస్టులను ఇప్పిస్తామంటూ పలువురు బ్రోకర్లు అభ్యర్థులను నిలువు దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో పోస్టుకు రూ.30 లక్షల వరకు బేరసారాలు నడుస్తున్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల పలువురు అభ్యర్థులు ఏకంగా ప్రజాభవన్ ఎదుట ఆందోళనకు దిగడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ కలిపి మొత్తం 2,876 పోస్టుల భర్తీకి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) చర్యలు చేపట్టింది. ఈ మల్టీ జోనల్ పోస్టులకు రాత పరీక్షతోపాటు డెమోలు నిర్వహించింది. డెమోకు 25 మార్కులు › 2వ పేజీలో

**గ్రూప్-1 దరఖాస్తుకు గడువు పొడిగింపు** › 8



జూలై 17 నుంచి 31 వరకు

# డీఎస్సీ పరీక్ష

జూన్ 20 వరకు దరఖాస్తుల గడువు

డీఎస్సీ కొత్త షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ-2024 పరీక్ష తేదీలను పాఠశాల విద్యాశాఖ ఖరారు చేసింది. జూలై 17 నుంచి 31 వరకు డీఎస్సీ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. గత నెల 29న డీఎస్సీ నోటిఫికేషన్ వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా టెట్ నోటిఫికేషన్ విడుదలతో విద్యాశాఖ గత నోటిఫికేషన్‌లో మార్పులు చేసింది. డీఎస్సీ కొత్త షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల గడువు తేదీని ఏప్రిల్ 3 నుంచి జూన్ 20 వరకు పొడిగించినట్టు పేర్కొన్నది. టెట్‌లో అర్హత సాధించిన వారు తిరిగి డీఎస్సీకి దరఖాస్తు చేసుకొనే విధంగా.. కొత్త డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేశామని విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## డీఎస్సీ కంటే ముందే టెట్

నమస్తే ఎఫెక్ట్

మే 20 నుంచి జూన్ 3వరకు పరీక్ష

తొలిసారిగా సీబీటీ పద్ధతిలో నిర్వహణ › 8

27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తులు

# బీజేపీకి 6 వేల కోట్లు

- ఎలక్టోరల్ బాండ్లలో సగం వాటా కమలం పార్టీదే
- బాండ్ల వివరాలు వెల్లడించిన ఎన్నికల సంఘం
- గడువు కంటే ఒకరోజు ముందే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్
- ఏ పార్టీకి ఎవరు, ఎంత విరాళమిచ్చారో లేని వివరాలు
- బాండ్ల వివరాల్లో వ్యత్యాసాలపై కాంగ్రెస్ ప్రశ్నలు
- దాతల్లో 18,871 ఎంట్రీలు ఉండగా, అందుకున్న వారిలో 20,421 ఎంట్రీలు ఎందుకున్నాయని నిలదీత
- 2017లో పథకం ప్రారంభమైనా, 2019 ఏప్రిల్ నుంచి వివరాలివ్వడంపై అనుమానాలు




న్యూఢిల్లీ, మార్చి 14: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఈ వివరాలను ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. 13న బాండ్ల వివరాలను ఈసీకి ఎస్బీఐ అందించగా, 15న సాయంత్రం 5 గంటల్లోగా ఈ వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో భాగంగా గడువుకు ఒక రోజు ముందే వెబ్‌సైట్‌లో ఎన్నికల బాండ్ల డాటాను ఈసీ అప్‌లోడ్ చేసింది. 2019 ఏప్రిల్ 12 నుంచి 2024 జనవరి 24 మధ్య కాలంలో వెయ్యి రూపాయల నుంచి కోటి రూపాయల వరకు ఎస్బీఐ విక్రయించిన బాండ్ల వివరాలు ఇందులో ఉన్నాయి. రెండు భాగాలుగా బాండ్ల వివరాలను వెల్లడించింది. ఒక భాగంలో ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన దాతలు, సంస్థల వివరాలు ఉన్నాయి. రెండో భాగంలో ఈ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను వెల్లడించింది. అయితే, ఇలా వేర్వేరుగా వివరాలను ఇవ్వడం వల్ల ఏ పార్టీకి › 7వ పేజీలో



రాగిడి లక్ష్మారెడ్డి / ఆత్రం సక్కు

### మల్కాజిగిరి బరిలో రాగిడి లక్ష్మారెడ్డి

**ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు**

**మరో ఇద్దరు బీఆర్‌ఎస్ అభ్యర్థులు**

**ఇప్పటికి 11 స్థానాలు ఖరారు**

› 2

### భట్టికి చిన్నపీటపై సర్కార్ దిద్దుబాటు

**ప్రొటోకాల్ ఉల్లంఘనపై చర్య**

**యాదాద్రి ఇన్‌చార్జి ఈవోపై వేటు!**

**భాస్కర్‌రావుకు బాధ్యతలు?**

**మరో 10 పీటల కొనుగోలు**

› 5



### ఒంటిపూట బడులు నేటి నుంచే

**రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు**

**డీఈవోలకు విద్యాశాఖ ఆదేశాలు**

› 8



### గొర్రెల పంపిణీ కేసులో మరో ఇద్దరి అరెస్టు

**ఏసీబీ అదుపులో జేడీ, ఏడీ**

**ఆరుగురికి చేరిన సంఖ్య**

› 2



### ఉద్యోగుల్లో చీలికకు కాంగ్రెస్ యత్నం

ఎన్నికల కోడ్ రాకముందే డీఏలు విడుదల చేయాలి

ఒకటో తేదీన అందరికీ జీతాలు రావడం లేదు

బీఆర్‌ఎస్ నేత దేవీప్రసాద్

› 2



### మమతా బెనర్జీకి తీవ్ర గాయం

ఇంట్లో కిందపడటంతో నుదిటికి దెబ్బ

దవాఖానకు తరలింపు

› 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 54 | 104 | 183 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 126 | 208 |

Conditions Apply

Issued in the interest of consumers


# హంగ్ వస్తే మళ్లీ ఎలక్షన్

**అవిశ్వాసంతో ప్రభుత్వం పడిపోయినా అంతే.. జమిలిపై కోవింద్ కమిటీ సిఫారసు**

- లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు
- ఆ తర్వాత 100 రోజుల్లోగా స్థానిక సంస్థలకు..
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు 18 వేల పేజీల నివేదిక
- రాజ్యాంగంలోని పలు ఆర్టికల్స్ సవరణకు సిఫారసు
- జమిలికి 32 పార్టీల మద్దతు, 15 పార్టీలు వ్యతిరేకం
- లా కమిషన్ కూడా సమర్థిస్తున్నట్టు సమాచారం

*హంగ్ పార్లమెంట్ లేదా హంగ్ అసెంబ్లీ వస్తే కొత్తగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. అవిశ్వాస తీర్మానం సమయంలో ప్రభుత్వాలు కూలిపోయినప్పుడు మిగతా కాలవ్యవధికి గానూ కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి. కొత్త ఎన్నికలను మధ్యంతర ఎన్నికలుగానే వ్యవహరించాలి.*

మధ్యంతర ఎన్నికల ద్వారా కొత్తగా ఏర్పడిన సర్కారు పాలన కాలం మిగిలిన కాలవ్యవధి వరకు మాత్రమే ఉంటుంది. అంటే రెండేండ్లకు ఏదైనా సర్కారు కూలిపోతే, కొత్తగా నిర్వహించిన ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వం పదవీకాలం మూడేండ్లకే పరిమితమవుతుంది.

*- 'జమిలి ఎన్నికల'పై కోవింద్ కమిటీ కీలక సిఫారసు*



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ జమిలి ఎన్నికల (ఒకే దేశం-ఒకే ఎన్నికలు) సాధ్యాసాధ్యాలకు సంబంధించిన సమగ్ర నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన కమిటీ సభ్యులు.. జమిలి ఎన్నికలపై 18,626 పేజీల సమగ్ర నివేదికను రాష్ట్రపతికి అందజేశారు. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని నివేదికలో పేర్కొన్నది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాలపై › 7వ పేజీలో



**హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో ఘటన**

**పోస్టుమార్టం తర్వాత ములుగు జిల్లా వెంకటాపురానికి మృతదేహం తరలింపు**

# ఎంబీఏ విద్యార్థిని ఆత్మహత్య

**కాంగ్రెస్ నేత కుమారుడి వేధింపులే కారణం**

**మృతురాలి కుటుంబసభ్యుల ఆరోపణ**

ములుగు, మార్చి 14(నమస్తేతెలంగాణ) ఎల్బీనగర్/సుల్తాన్‌బజార్: హైదరాబాద్‌లో ఎంబీఏ చదువుతున్న విద్యార్థిని ఒక ప్రైవేట్ హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడింది. ఒక కాంగ్రెస్ నాయకుడి కుమారుడి వేధింపులే ఆత్మహత్యకు కారణమని ఆమె బంధువులు ఆరోపించారు. హైదరాబాద్ చైతన్యపురి పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుపాక గ్రామానికి చెందిన సుంకర వెంకట సుబ్బారావు కుమార్తె సుంకర సాహితి (26) హైదరాబాద్‌లో ఎంబీఏ చదువుకొంటున్నది. కొద్దికాలంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని ఒక ప్రైవేట్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్నది. బుధవారం మధ్యాహ్నం హాస్టల్ గదిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం › 2వ పేజీలో

## ఉచితాలైతే ఇస్తరు!

# చేసిన పనులకు పైసలివ్వరా!

**కోర్టు ఉత్తర్వులంటే అలుసా?**

- ఆదేశాలు ఎలా అమలు చేయించాలో మాకు తెలుసు
- నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం
- కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు



హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని ప్రభుత్వం.. ఉచితాలను ధారాదత్తం చేయడానికి వెనుకాడటం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించరుగానీ ఉచిత పథకాల పేరుతో మాత్రం రూ.కోట్లు పంపిణీ చేస్తారని ఆక్షేపించింది. బిల్లులు చెల్లించాలని తాము జారీచేసిన ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఆ ఉత్తర్వులను ఎలా అమలుచేయించాలో తమకు తెలుసునని వ్యాఖ్యానించింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి రూ.28.97 కోట్లు, శ్రీపాదసాగర్ పనులకు సంబంధించి రూ.76.53 కోట్లు చొప్పున బకాయిలు చెల్లించాలంటూ గత డిసెంబర్‌లో జారీచేసిన ఆదేశాలను అమలుచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. శ్రీపాదసాగర్ పనులు చేసినా బిల్లులు చెల్లించకపోవడంతో నవయుగ-ఐవీఆర్, సీఎల్-ఎస్ఈడబ్ల్యూతో కూడిన సంయుక్త భాగస్వామ్య సంస్థ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని విచారించిన కోర్టు.. ఆ బిల్లులను పది రోజుల్లోగా చెల్లించాలని గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలుకాకపోవడంతో ఆ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి గురువారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా బిల్లులు చెల్లించేందుకు ఏడు దశల్లో క్లియరెన్స్‌లు రావాల్సి ఉంటుందని, మరో మూడు నెలల గడువు కావాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కేసులో నోటీసులు జారీచేసి › 5వ పేజీలో



పెద్దపల్లి జిల్లా మంథనిలో రోడ్డుపై పురుగుల మందు డబ్బాలు, ఎండిన వరితో నిరసన తెలుపుతున్న రైతులు

# ఎండిన పైరుతో.. ఎర్రటి ఎండలో..

- 4 గంటలు రోడ్డుపై బైఠాయించిన రైతులు
- 2 రోజుల్లో నీళ్లిస్తామని మాట తప్పిన అధికారులు
- మళ్లీ అన్నదాతల ఆందోళన

మంథని, మార్చి 14 : రెండు రోజుల్లో పంటలకు నీళ్లిస్తామన్న అధికారులు వారం రోజులైనా పట్టించుకోకపోవడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. పురుగుల మందు డబ్బాలు, ఎండిన వరిపైరుతో ఎర్రటి ఎండలో గురువారం పెద్దపల్లి జిల్లా మంథనిలో పెద్దపల్లి- కాటారం రహదారిపై నాలుగు గంటలపాటు బైఠాయించారు. ఈ నెల 7న మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మైదుపల్లి, ముత్తారం మండలం రామకృష్ణాపూర్, గంగాపురి గ్రామాల రైతులు సాగునీటి › 2వ పేజీలో

## సాగర్‌లో నిల్వ లేదు

# పంటలకు నీళ్లు ఇవ్వలేం



- **హుజూర్‌నగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
- **ఇటీవలే కోదాడకు నీళ్లిస్తామన్న మంత్రి ఉత్తమ్**
- **ఇంతలోనే ఇద్దరు మంత్రుల విరుద్ధ ప్రకటనలు**
- **2015లో 508 అడుగులు ఉన్నా నీటి విడుదల**
- **ప్రస్తుతం 514 అడుగులున్నా సర్కారు హ్యాండ్సప్**

సూర్యాపేట, మార్చి 14 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీళ్లు లేవని, అందుకే పంటలకు నీళ్లు ఇవ్వలేమని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తేల్చి చెప్పారు. గురువారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో మంత్రులు పర్యటిస్తుండటంతో ఎండిపోతున్న పంటలకు నీటి విడుదలపై శుభవార్త చెప్తారని రైతులు ఆశ పడ్డారు. అయితే, ప్రాజెక్టుల్లో నీళ్లు లేనందున › 2వ పేజీలో

### డ్యామ్‌ల భద్రత.. అధికారులదే బాధ్యత!

- ప్రతి ఆనకట్టకూ డిజిటల్ లాగ్‌బుక్
- ఎన్‌డీఎస్‌ఏ మార్గదర్శకాలు జారీ
- పకడ్బందీగా రక్షణ నిబంధనలు

› 2